తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
17 అక్టోబర్ 2024
పేజీలు : 08
Follow :

## రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ..

నిడమనూరు జనం సాక్షి అక్టోబర్ 16
అభివృద్ధి ,సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందుంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు అన్నారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దారితప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలను ఇప్పటికే మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 18 వేల కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లలో జమ చేసామని, దీపావళి లోపు తెల్ల కార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో 2 లక్షల రూపాయలు జమ చేస్తామన్నారు.2 లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో పెద్ద మొత్తంలో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని వారన్నారు. నల్గొండ జిల్లాలో ఎస్ఎల్బిసి టన్నెల్ ద్వారా జిల్లా అంతటికి సాగు నీరు అందిస్తామని తెలిపారు .రాష్ట్రంలో రైతుబంధు, పంటల బీమా, రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలని, ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు వేశారని ,10 లక్షల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగుచేసి రైతులు లాభాలు పొందవచ్చని, అంతేకాక ప్రభుత్వము ఆయిల్ పామ్ తోటలకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందని ,రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్ లో దేశంలోనే ముందుండాలని వారు ఆకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందని, రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు వేసుకొని లబ్ధి పొందాలని కోరారు. అనంతరం. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం, రైతులకు అలాగే ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం 150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లను నిర్మిస్తున్నామని ,7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. 70 కోట్ల రూపాయలతో ముకుందాపురం- ఆల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవనున్నామని , నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా 516 కోట్లు రోడ్లకు కేటాయించామని, గతంలో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని ,తాము వచ్చిన తర్వాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసిని 10 సంవత్సరాలు ఆపిందన్నారు.తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుందూరు జాన రెడ్డి, నల్గొండ జిల్లా పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డిలు మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుకురావాలని, సేవ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం నూతన మార్కెట్ కమిటీని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు ప్రమాణ స్వీకార చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు , జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర నాయక్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, కర్నాటి లింగారెడ్డి,కొండేటి మల్లయ్య,మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు, మేరెడ్డి వెంకట్రాహుల్, రాష్ట్ర యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్,ఉన్నం చిన్న వీరయ్య, ఉన్నం సత్యనారాయణ, మేరెడ్డి వెంకటరమణ, మోసాల శ్రీను, చరక శ్రీను, పగిళ్ల శివ, పోలే రవి, సిద్ధపంగం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు చర్యలు

### సత్వరమే కమిటీలను పూర్తి చేసి పంపాలి


### ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు కు ప్రభుత్వ జారీ

### కలెక్టర్ హనుమంత్ కె జెండేగా

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16 ( జనం సాక్షి) ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కి జండేగా అధికారులును



ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కమిటీలు బాధితుండాలని సూచించారు.ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు సత్వరమే కమిటీలను పూర్తిచేసి పంపాలని ఎంపీడీ.ఓలకు కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కమిటీకి బాధ్యత ఉండటంతో కమిటీలను పారదర్శకంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ముఖ్య ప్రణాళిక అధికారి శోభారాణి,మండల యమ్ పి డి ఓ లు పాల్గొన్నారు.



## ప్రతీ పనిలోనాణ్యత ఉండాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 60వ డివిజన్, రామన్నపేట ఎస్సీ కాలనీలో సి.సి. కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఖమ్మంటౌన్,అక్టోబర్ 14( జనంసాక్షి):** అభివృద్ధి పనుల అన్నింటిలో నాణ్యత ఉండాలని, పనులన్నీ అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఎస్సీ కాలనీలో బుధవారం ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాలువ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రోడ్డుకు ఇరువైపులా వేస్తున్న రెండు లైన్ల కాలువ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మనం చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉండవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్ ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలి..

**మాతృనాయక్ ఎంఈఓ చేరుపల్లి శ్రీనివాస్**
**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు**

**దేవరకొండ, అక్టోబర్16 (జనంసాక్షి)**
డీఎస్సీ 2024 ఫలితాల్లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు గురువారం దేవరకొండ ఎంఈఓ మాతృ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్ జాయినింగ్ ఆర్డర్స్ కాపీ ఇచ్చారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ వారి భవిష్యత్ తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతమైనదని అన్నారు. ఉపాధ్యాయులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు కొర్ర లోక్య నాయక్, ప్రధాన కార్యదర్శి దారం దామోదర్, ఎస్టిఎఫ్ నాయకులు మొహమ్మద్ ఆబిద్ అలీ, యుటిఎఫ్ అధ్యక్షులు సతీష్,చినముత్యాలు, ప్రేమయా, రాములు, సంపత్ కుమార్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి నివాళులు అర్పించిన దైద రవీందర్

**చిట్యాల అక్టోబర్ 16 (జనంసాక్షి)**
చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మధు యాష్కీ గౌడ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మల్లేష్ గౌడ్ మాతృమూర్తి భక్తుల అందాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, అనంతరము సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సోదరి గంజి రంగమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమెన్ పార్వతి ఉదయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరము కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల శిశుపాల్ రెడ్డి గార్లపాటి రవీందర్ రెడ్డి కందిమల్ల జైపాల్ రెడ్డి అజిత్ రెడ్డి మునుకుంట్ల నవీన్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ జన్మదినం

నేరేడుచర్ల అక్టోబర్16(జనంసాక్షి):
వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు వాసవియన్ గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ రవిచంద్రన్ జన్మదిన వేడుకలను బుధవారం నేరడుచర్లలో వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ కట్ చేసి, నిరుపేదకు రైస్ బ్యాగును విరాళంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అరుణ కుమారి ,జోన్ చైర్మన్ లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీ నరసింహారావు, లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ ఆర్ ఇ సి రాచకొండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు కంది బండ శ్రీనివాస్,, వాసవి వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర రవి ఆశయాలను సాధించాలి



**చింతపల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి)**
ఎర్ర రవి ఆశయాలను సాధించాలని నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ మురళి కృష్ణ అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎర్ర రవి పదవ వర్ధంతి సందర్భంగా స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఎర్ర రవి వర్ధంతి సందర్భంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు.. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత ఎంచుకొని ఆయన అడుగుజాడల నడవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల యువకులు ఎర్ర కిరణ్, ఎర్ర చిన్న, అశోక్, రాకేష్,సతీష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## గంజి రంగమ్మకు నివాళులర్పించిన నాయకులు

**చిట్యాల అక్టోబర్ 16 (జనంసాక్షి)**



సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ యం. యల్.సి. చెరుపల్లి సీతారాములు సోదరి గంజి రంగమ్మ (81) అకాల మరణం పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. చిట్యాల లో బుధవారం తెల్లవారుజామున గుండె పోటు తో ఆమె మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యం డి జహంగీర్, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి లు రంగమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవలే వారి అమ్మ చెరుపల్లి లక్ష్మమ్మ చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారు సీతారాములు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రంగమ్మ కు భర్త ఈశ్వరయ్య,ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, బొజ్జ చిన్న వెంకులు,జిట్ట సరోజ,రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను,భక్త మార్కండేయ సంక్షేమ సంఘం నాయకులు గంజి వెంకటేశం,మిర్యాల ప్రకాష్, కుకుడాల గోవర్ధన్, నారబోయిన శ్రీనివాసులు,జెల్ల సత్తయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ..

జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు , జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర నాయక్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, కర్నాటి లింగారెడ్డి,కొండేటి మల్లయ్య,మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు, మేరెడ్డి వెంకట్రాహుల్, రాష్ట్ర యూత్ నాయకులు యడవెల్లి వల్లభ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్,ఉన్నం చిన్న వీరయ్య, ఉన్నం సత్యనారాయణ, మేరెడ్డి వెంకటరమణ, మోసాల శ్రీను, చరక శ్రీను, పగిళ్ల శివ, పోలే రవి, సిద్ధపంగం సైదులు తదితరులు పాల్గొన్నారు.





## వంశి భరత్ నినన్(వి.బి.ఎన్) ఫౌండేషన్ ద్వారా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నాగార్జునసాగర్,ఆక్టోబర్ 16(జనంసాక్షి)**
నిరుపేద కుటుంబానికి చెంది గత సంవత్సరం నుండి పక్షవాతం (అనారోగ్యం)తో మంచాన పడిన నందికొండ మున్సిపాలిటీ 6 వ వార్డు కు చెందిన దొంతాల కృష్ణ కిషోర్ కు బుధవారం వి.బి.ఎన్ సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన నినన్ ఆధ్వర్యంలో 5000/-రూ,, తక్షణ సహాయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత కరోనా కాలం నుండి విద్యా వైద్య పరంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి తమ సంస్థ ద్వారా ఎంతో కొంత ఆర్థికంగా సహాయపడుతూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇందులో భాగంగా బుధవారం నందికొండ 6వ వర్డు కు చెందిన కృష్ణ కిషోర్ కు ఆర్థిక స్తోమత లేక వైద్యం చేయించు కొనుటకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని తమ వంతు గా తక్షణ సహాయం కింద 5000/- రూపాయలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి వారి ఆరోగ్యం కుదుట పడుటకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదెందర్ (చిట్టి) , రామకృష్ణ, భాస్కర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క బీజేపీ కార్యాకర్త సభ్యత్వం చేయించాలి



నాంపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి) :
ప్రతి ఒక్క బీజేపీ కార్యాకర్త కంకణ బద్దులై సభ్యత్వం చేయించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి అధ్యక్షతన సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలని ప్రతి ఇంటికి గ్రామ గ్రామాన తీసుకెళ్లాలి అని అన్నారు. యువతను మహిళలని ఎక్కువగా సభ్యత్వం చేయాలని నాయకులకి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ ఆగడాలని ఎండకడుతూ బిజెపి గెలుపు దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి నర్సింహా, పోగుల వెంకట్ రెడ్డి, చిరుమామిళ్ల గిరిబాబు, మంటిపల్లి శ్రీశైలం, %దీజేవీ% మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్,బొంత వెంకటయ్య,కాంతరెడ్డి, ఈశ్వర్, శ్రీకాంత్, నర్సిరెడ్డి, చంద్ర శేఖర్, కిషన్, మల్లయ్య, లక్ష్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేయించాలి

## మండల పశువైద్యాధికారి డా.రుద్రాక్షి వినయ్ కుమార్

మాడ్గులపల్లి అక్టోబర్ 16(జనంసాక్షి):
తెలంగాణ ప్రభుత్వం,పశు సంవర్ధక శాఖ,మాడ్గులపల్లి పశువైద్యశాల ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలనుతప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి డా. రుద్రాక్షి నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిపశువైద్య శాలలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో గేదెలు, తెల్ల పశువులు ఆవులు, యెద్లతో పాటు వాటి దూడలు, నాలుగునెలలవయస్సుకలిగిన పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాడ్గులపల్లి మండలం లోని రైతులు పశుపోషకులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ పశు వులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల మాడ్గులపల్లి సిబ్బంది జయమ్మ, శ్రీలత, రైతులు కట్టా వెంకట్ రెడ్డి, ముక్కారెడ్డి, ఉరిబండి లింగయ్య, తగుళ్ల రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బండిరాజుల శంకర్ కు మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు ఎంపిక



భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 16 (జనంసాక్షి):
ఆలేరు పట్టణంలో ని శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహర్త మరియు ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్ ను మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 కు ఎంపిక చేసినట్లు 'తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా. ఎం. రాజ్ నారాయణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందిస్తున్న బండిరాజుల శంకర్ ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అక్టోబర్ 22, 2024 మంగళవారం రోజున హైదరాబాద్ సారస్వత పరిషత్తులో జరుగనున్న మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ప్రముఖ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం జరుగుతుందని డా. రాజ్ నారాయణ్ చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ బహూకరణ.

నేరేడుచర్ల (జనంసాక్షి ): మండలంలో, పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు 20వేల రూపాయల ఖరీదు చేసే ప్రింటర్ను బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల, దాతల సహకారంతో పాఠశాలకు అన్ని హంగులు సమ కూరుతున్నాయని, అన్ని సౌకర్యాలు సమ కూర్చుకుంటున్నామని, గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేతకు ముప్పు తప్పదు



రామన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి) :
రామన్నపేట రైల్వే స్టేషన్ కు ఆనుకొని ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ ఏర్పాటు చేయబోతున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేత పరిశ్రమకు ముప్పు తప్పదని పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి ఆందోళన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలోని గేట్ దగ్గర బుధవారం పద్మశాలి సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, వెల్లంకి, సిరిపురం, జనంపల్లి గ్రామాలలో చేనేత వృత్తి చేసుకొని జీవనం సాగించేవారు అధికంగా ఉన్నారన్నారు. నూలుకు రంగులద్దీ, అలుగుచాపడం, ఆరబెట్టడం తదితర పనులన్నీ ఆరుబయటే చేస్తారని, సిమెంటు దుమ్ము గాలిలో లేచి వచ్చి వాటిపై పడితే, వస్త్రం నాణ్యత లోపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యాలు కూడా దెబ్బతింటాయని కుటుంబాలు చిన్నా భిన్నం అవుతాయని వారన్నారు. కాలుష్యాన్ని వెదజల్లే ఈ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పుటకు అనుమతి ఇవ్వద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఎట్టి పరిస్థితులలో ఈ పరిశ్రమను నెలకొల్పకుండా అడ్డుకుంటామని, ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ వేదికకు తరలివచ్చి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తామని వారన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, పద్మశాలి సంఘం నాయకులు జెల్ల శ్రీనివాస్, కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, జెల్లా వెంకటేష్, గంజి చంద్రయ్య, మహేశ్వరం అశోక్, గంజి అశోక్, చలమల్ల రమేష్, అఖిలపక్ష నాయకులు, పర్యావరణ పరిరక్షణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలను నియమించాలి

- హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239 ని తక్షణమే రద్దు చేయాలి
- ఇళ్ల స్థలాల దరఖాస్తులను జర్నలిస్టుల నుంచి ప్రభుత్వమే స్వయంగా స్వీకరించాలి
- చిన్న పత్రికలను ఎంపనెల్మెంట్ చేయాలి
- ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం ప్రవేశపెట్టాలి
- టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్ తోకల అనిల్ కుమార్
- ఎన్ యు జె ( ఐ ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం



భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 16(జనంసాక్షి):
జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొడుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమిషనర్ హను మంతరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగోని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు చాప రవీందర్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడుల నివారణ కోసం రాష్ట్ర స్థాయితో పాటు అన్ని జిల్లాలలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు 239ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం

- బీబీనగర్ లో సిపిఎం మహాసభను జయప్రదం చేయండి
- నవంబర్ 1 న మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 8 వ సభ
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16 (జనంసాక్షి)
మహాసభలోసమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ ల ను రూపొందిస్తాం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ప్రకటించారు.బీబీనగర్ మండల కేంద్రంలో నవంబర్ 1 న నిర్వహి స్తున్న సిపిఎం 8వ మహాసభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని షాది ఖానాలో సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కమిటీ సమావేశం కార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో బీబీనగర్ మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ప్రధానంగా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యమ్నాయంగా గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని అన్నారు. మండలంలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్యం అందించాలని పోరాడామని అన్నారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు కావాలని, మిగులు భూములు పంపిణీ చేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు పంచాలని, పట్టణంలో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ నిర్మాణాన్ని ఆన్లైన్ విధానము చేపట్టాలని, రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించామని తెలియజేశారు. ఈ పోరాటాలన్నింటిని ఈ మండల మహాసభల సందర్భంగా సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మండల సమగ్రాభివృద్ధి కోసం, మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, భూమి, కూలీ, ఉపాధి కోసం, కార్మికులు, రైతులు, యువకులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందించడానికి మహాసభలో చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, సయ్యద్ ఉమర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి, పార్టీకి చేసిన సేవలు మరువ లేనివి

**సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి**



**మర్రిగూడ, అక్టోబర్ 16, ( జనం సాక్షి) :**
ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి,పార్టీకి చేసిన సేవలు మరువ లేనివి, తిరుగండ్లపల్లి గ్రామ సిపిఐ నాయకులు దివంగత ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి,పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు, తిరుగండ్లపల్లిలో జరిగిన దివంగత యాదిరెడ్డి దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామానికి యాదిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లకంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు, మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,నాయకులు చల్లం పాండు రంగారావు, బుర్ర శేఖర్,ఆకుల రఘుమయ్య,కళ్లెం యాదిరెడ్డి, ఇస్కిల్ల మహేందర్,ఆకుల వెంకట్రామ్ పటేల్ అడ్వకేట్,రామిడి భూపతి రెడ్డి,మామిళ్ల లక్ష్మయ్య,శిరసవాడ నర్సింహ,అల్వాల నర్సింహ,ఐతపాక హరికృష్ణ,రామిడి లింగరెడ్డి,ఎలిమినేటి కార్తీక్ రెడ్డి,మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలానికి ముగ్గురు కొత్త ఉపాధ్యాయులు

**నేరేడుచర్ల,అక్టోబర్ 16 ( జనంసాక్షి):**
ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అమ్మాయిలను మండలంలోని శాంతినగర్, బూర్గుల తండా, సోమారం ప్రాథమిక పాఠశాలలకు కేటాయించినట్లు ఎంఈఓ పి.సత్యనారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. బదిలీలలో భాగంగా మరో నలుగురు ఉపాధ్యాయులు మండలానికి వచ్చినట్లు ఆయన చెప్పారు.



## సమగ్ర కుల గణనను వెంటనే చేపట్టాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సమగ్ర కుల గణనను వెంటనే చేపట్టాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ పూర రామూర్తి అన్నారు.సమగ్ర కుల గణనను వెంటనే చేయాలని జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జిల్లా కేంద్రంలోని శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.బీసీ కమిషన్ వెంటనే విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని అన్నారు. బహుజనుల సమస్యలు రోజురోజుకు అధికమైపోతున్నాయని అన్నారు.గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బంద్ చేయించాలని అన్నారు.సమగ్ర కుల గణన జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.జనార్దన్ యాదవ్ మాట్లాడుతూ సమగ్ర కుల గణన న్యాయబద్ధంగా జరగాలని, త్వరగా చేపట్టాలని అన్నారు.త్వరలో బహుజన మహాసభను లక్ష మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ నాగేందర్ నాయక్,తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, ఆర్వీఎస్పీ జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్, ఎన్ఎస్ యువ రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిపాల ఎల్లేష్, బీసీ విద్యార్థి సంఘం పెన్ పహాడ్ మండల అధ్యక్షులు దుబాని మల్లేష్, నాగరాజ్, సాయి, మహేష్, గోవర్ధన్, రాజు, వీరబాబు, నాగు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

చింతపల్లి అక్టోబర్ 16(జనం సాక్షి)
బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు.. చింతపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ భూస్థాపితం అయింది కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చేసింది తెలంగాణలో మనమే అధికారంలోకి రాబోతున్నాం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి ప్రతి క్రియాశీల కార్యకర్త 100 సభ్యత్వాలు చేయాలని భవిష్యత్తులో పార్టీ బాధ్యతలు స్వీకరించాలన్న ప్రజాప్రతినిధిగా పార్టీ బీ ఫామ్ పొందాలన్న సొంత ఐడి లింకు పైన 100 సభ్యత్వాలు చేయాల్సిందే ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, పోలేపల్లి మాజీ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు,ఓబీసీ జిల్లా కార్యదర్శి వెన్నాం శేఖర్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్ భాయ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ గౌడ్,రాజు, నీలా కార్తీక్, గంగలి వెంకటయ్య, పాలకూర్ల రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## చంద్రపూర్ లోక్ సభ పరిధి ఎన్నికల పరిశీలకులుగా ఎంపీ చామల

**భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16( జనంసాక్షి)**
చంద్రపూర్ లోక్ సభ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.మహారాష్ట్ర లోని చంద్రాపూర్ లోక్ సభ పరిధిలో గల ఆర్నీ, వాణి, వరోరా ( భద్రావతి ) అసెంబ్లీ నియో జకవర్గాల బూత్ స్థాయి కార్యకర్తలు ఆఫీస్ బేరర్ల సమావేశం వరోరా నియోజకవర్గం కేంద్రం లో నిర్వహించారు. బూత్ స్థాయి కార్యకర్తల సమావే శాన్ని ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థుల గెలుపుకై పలు వ్యూహాత్మక సూచనలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా చంద్రపూర్ లోక్ సభ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, భువనగిరి ఎంపీ కార్యక్రమం లో స్థానిక ఎంపీ ప్రతిభ దనోర్కర్, మాజీ ఎమ్మెల్యే వామన్ రావు కసావర్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా మట్టి తవ్వకాలు,జెసిబి, 4 ట్రాక్టర్లు సీజ్

టేకులపల్లి,అక్టోబర్ 16 (జనం సాక్షి):
టేకులపల్లి నుండి బోర్డు వెళ్లే రహదారి ఆంజనేయపాలెం లో అక్రమంగా మట్టి తోలుతుండగా టేకులపల్లి పోలీస్, స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ రత్తయ్యలు సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి ఒక జేసీబీ, 4 ట్రాక్టర్లు పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మైనారిటీ గురుకులపాఠశాల భవనం యజమానిపై కేసు నమోదు..

**తుంగతుర్తి అక్టోబర్ 16 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవనం యజమాని పాఠశాల గేటుకు మంగళవారం తాళం వేసినందుకు అతడిపై కేసు నమోదు చేసినట్లు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం అందజేత



**కొండమల్లేపల్లి అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021లో పదవ తరగతి విద్యను అభ్యసించిన కూరాకుల అశ్విని గణిత ఉపాధ్యాయుడు కొలనుపాక శ్రీపతి చేత ఉచితంగా ఆన్లైన్ లో పాలిసెట్ తరగతులు విని నల్గొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ కంప్యూటర్ సైన్స్ లో ప్రవేశం పొంది కోర్సు పూర్తి చేసి ఈసెట్ రాసి 190 ర్యాంక్ సాధించి సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ లో అడ్మిషన్ పొందింది.ఉచితంగా సీటు సాధించిన, హాస్టల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గణిత ఉపాధ్యాయుడు శ్రీపతిరావు దినపత్రికలలో, సామాజిక మాధ్యమాలలో పోస్టు చేయగా వారి పూర్వ విద్యార్థి ఎన్ఆర్ఎస్ఐ, అమెరికా నివాసి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ చిన్నపరెడ్డి విద్యాసాగర్ రెడ్డి స్పందించి కూరాకుల అశ్వినికి హాస్టల్ ఫీజు నిమిత్తం రూ. 60వేల చెక్కును అందజేశారు.దాతృత్వం చాటుకున్న విద్యాసాగర్ రెడ్డికి విద్యార్థి తల్లిదండ్రులు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి,పార్టీకి చేసిన సేవలు మరువ లేనివి

**సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి**




మర్రిగూడ, అక్టోబర్ 16,( జనం సాక్షి)
ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి,పార్టీకి చేసిన సేవలు మరువ లేనివి, తిరుగండ్లపల్లి గ్రామ సిపిఐ నాయకులు దివంగత ఎలిమినేటి యాదిరెడ్డి సమాజానికి,పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు,తిరుగండ్లపల్లిలో జరిగిన దివంగత యాదిరెడ్డి దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామానికి యాదిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లకంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే యాదగిరిరావు,మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి,నాయకులు చల్లం పాండురంగారావు,బుర్ర శేఖర్,ఆకుల రఘుమయ్య,కళ్లెం యాదిరెడ్డి,ఇస్కిల్ల మహేందర్,ఆకుల వెంకట్రామ్ పటేల్ అడ్వకేట్,రామిడి భూపతి రెడ్డి,మామిళ్ల లక్ష్మయ్య,శిరసవాడ నర్సింహ,అల్వాల నర్సింహ,ఐతపాక హరికృష్ణ,రామిడి లింగరెడ్డి,ఎలిమినేటి కార్తీక్ రెడ్డి,మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం స్పందించకపోవడం విద్యార్థులలో నిరాశే..

## మూడవ రోజుకు చేరుకున్న ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల బంద్

## ఎంజి యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్





**భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16 ( జనంసాక్షి)**
ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ మూడో రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం తో విద్యార్థులలో నిరాశ అలుముకుందని ఎంజి యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రెటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తపరిచారు.గత మూడు సంవత్సరాల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల ల బంద్ మూడో రోజుకు చేరుకుంది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విడుదల చేయాలని లేని పక్షంలో బంద్ యధావిధిగా కొన సాగుతుందని ప్రకటించారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల బంద్ ప్రారంభమై నేటికి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి స్పందన రాలేదు అని 2021-22, 2022-23 , 2023-24 సంవత్సరాల ఫ్రీ రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను నూరు శాతం విడుదల చేసే కళాశాలలో ఆదుకోవాలని లేదంటే అప్పటివరకు కళాశాలల బంద్ ఇలాగే కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ , పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి, స్టాండ్ ఫర్ డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ జహంగీర్ కళాశాలల ముఖ ద్వారాలకు తాళం వేసి నిరసన తెలియజేస్తారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా క్లాక్ టవర్ నందు జరిగిన సమావేశంలో యాజమాన్యాలు అందరూ హాజరయ్యారు.



## తనపై చేసిన ఆరోపణలు నిరాదారం

### బేతంపూడి మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ చీమల రామయ్య

**టేకులపల్లి, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
తనపై చేసిన ఆరోపణలు నిరాధారమని బేతంపూడి మత్స్యశాఖ సహకార సంఘం చైర్మన్ చీమల రామయ్య అన్నారు. శిక్షణ పొందిన సభ్యుడు కొడెం బాలకృష్ణ సంఘ నిబంధనలకు వ్యతిరేకంగా చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సంఘ చైర్మన్ చీమల రామయ్య అన్నారు. బుధవారము టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. మండల పరిధిలోని అన్ని సంఘాలకు సంబం ధించి 53 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. లేనిపోనివి సృష్టించి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడని, అందువల్లనే కొడెం బాల కృష్ణకు సభ్యత్వం ఇవ్వలేదని తెలిపారు. సంఘ సభ్యుల తీర్మానం మేరకే బాలకృష్ణకు సభ్యత్వం ఇస్తామని అన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే సంఘ సభ్యులకు శాఖకు సంబంధించిన అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

రామన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):
పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పేద బాలికలను ఎంపిక చేసి వారికి తన వంతు సహాయంగా హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత, హంస ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె చాంద్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టంతో చదివితే ఎంత కష్టంగా ఉన్నా చదువు వస్తుందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని కొనియాడారు.బీద విద్యార్థులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేయాలని దాతలను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చదివిన బడిలోనే పాఠాలు బోధిస్తున్న బాల్య మిత్రులు..



**తుంగతుర్తి అక్టోబర్ 16 (జనంసాక్షి)**
వాళ్ళిద్దరూ బాల్య మిత్రులు అక్కడే చదివారు. అక్కడే ఆడారు పాడారు. చివరకు తాము చదివిన జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల కేంద్రానికి చెందిన గుజ్జ భాస్కర్. మరియు బండ రామారం గ్రామానికి చెందిన ఆకారం రవికుమార్ బాల్యమిత్రులు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదివారు. 1996 డీఎస్సీ లో ఎస్ జి టి ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయి వివిధ ప్రాథమిక పాఠశాలలో చేరి విద్యార్థులకు విద్యా బోధన చేశారు . అనంతరం గుజ్జ భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) పదోన్నతి లభించడంతో తుంగతుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో విధులలో చేరారు. ఆకారపు రవికుమార్ ఇటీవల పదోన్నతిలో భాగంగా (ఇంగ్లీష్) స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పై తుంగతుర్తి లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇద్దరము బాల్య స్నేహితులమని ఒకే బెంచ్ లో కూర్చునే వారమని తాము చదివిన స్కూల్లోనే ఉపాధ్యాయులుగా పనిచేయడం మా ఇద్దరికీ సంతోషంగా ఉందన్నారు. చదువును తాము ఎప్పుడు నిర్లక్ష్యం చేయలేదని ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని అనంతరం చదివే వారమని అన్నారు. ఉపాధ్యాయులు చేసిన కృషి వల్లే తాము ఈ స్థితిలో ఉన్నామని అందుకు ఉపాధ్యాయులు చేసిన బోధన తామెప్పుడూ మరువబోమని అన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి..




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ పల్లె నగేష్, వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ బుధవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సకాలంలో రాకపోవడంతో కళాశాలల నిర్వహణ భారంగా మారిందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దసరా లక్కీడ్రా లో కారు రావడం ఆనందంగా ఉంది

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సీఎంఆర్ షాపింగ్ మాల్ వారి బిగ్గెస్ట్ పెస్టివ్ ధమాకాలో భాగంగా గత ఆదివారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా తీసిన లక్కీ డ్రా లో కారు గెలుచుకోవడం ఆనందంగా ఉందని జిల్లా కేంద్రానికి చెందిన లక్కీ డ్రా కారు విజేతలు మామిళ్ళపెల్లి అచ్యుత్ కుమార్ ఉషా దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. లక్కీ డ్రా లో తమకు వచ్చిన కారు తమ కూతురు ఆద్య బర్త్ డే గిఫ్ట్ గా వచ్చినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. తమకు ఈ దసరా ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చిందన్నారు.



## విద్యుత్ శాఖ నూతన ఏడిఈ కట్ట శ్రీకాంత్, ఏఈ కోటేశ్వర్ రావు

### - సన్మానం చేసిన వివిధ సంఘాల నాయకులు



రామన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి):
రామన్నపేట విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన ఏడిఈ కట్ట శ్రీకాంత్ , సెక్షన్ ఏఈ గా కోటేశ్వరరావు లు బుధవారం బాధ్యతలు చేపట్టారు.నూతనంగా వచ్చిన ఏడి కట్ట శ్రీకాంత్ ను ఎస్సీ ఎస్టీ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకులు, 1104 యూనియన్ నాయకులు, టిఆర్వి కేఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అల్లె రమేష్, గంగుల సోమేశ్వర్ రెడ్డి, చింతపెల్లి సూర్యనారాయణ, ముత్యాల బిక్షపతి, నరసింహ, లక్ష్మీ నరసింహ, వెంకటేశ్వర్లు, ఏం నటరాజ్, ఎస్ జే పి. సైదులు, చాంద్ , దేశపాక అశోక్,కొమ్ము సైదులు, పబ్బు కృష్ణ, నల్ల రాములు, పి వేణు, అశోక్, శ్రీనివాస్, కిరణ్, ముత్యాల మహేష్, దేవేందర్, చిన్నపాక రమేష్, దేశపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# దశదినకర్మ కార్యక్రమం

## వలసాల నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీమంత్రి సంభాని, ఐడిసి చైర్మన్ మొవ్వ విజయబాబు

**కల్లూరు అక్టోబర్ 16(జనం సాక్షి).**
కల్లూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు వలసాల విజయలక్ష్మి భర్త వలసాల లక్ష్మీనరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కల్లూరు పట్టణంలోని వారి స్వగృహంలో వలసల లక్ష్మీనరసింహారావు దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మొవ్వ విజయబాబు, తన అనుచరులతో కలిసి పాల్గొని నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా దశదినకర్మ కార్యక్రమానికి మాజీమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంభాని చంద్రశేఖర్ తన అనుచరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐ డి సి చైర్మన్ ముువ్వ విజయ్ బాబు తో పాటు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మధ్యబోయిన నాగరాజు , దామాల రాజు, నరేందర్ , ఉబ్బన శ్రీను తదితరులు ఉన్నారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన దుర్గాప్రసాద్ ,బైరెడ్డి మనోహర్ రెడ్డి చెలికాని రాజబాబు వడ్లమూరి కృష్ణయ్య లక్ష్మారెడ్డి , కల్లూరు మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ ఎంపీటీసీ మాదిరాజు లక్ష్మణరావు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ చోటు ,షేక్ అఫ్రోజ్, షేక్ సమీర్, వంశీ , బానోతు రమేష్ , షేక్ లాల్మియా , మేకల ప్రసాదు భూషణం , శ్రీను , షేక్ యాకోబు మియా, షేక్ రసూలు తదితరులు పాల్గొన్నారు

# వరి సాగులో యాజమాన్య పద్ధతులు

## ◆నేరుగా విత్తే వరి సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం

**కల్లూరు అక్టోబర్ 16 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని రావికంపాడు లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారం తో భారతీయ వరి పరిశోదన సంస్థ ఆధ్వర్యం లో వరి విత్తనం వెదజల్లే పద్ధతి లో వరి సాగు చేసే రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమం లో భారతీయ వరి పరిశోదన సంస్థ కీ టక విభాగ టెక్నికల్ ఆఫీసర్ టి .వెంకయ్య,సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ ,మండల వ్యసాయాధికారి మాదాబత్తులరూప తదితరులు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు, వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ ఉత్పాదకాల ధరలు బాగా పెరుగుట వల్లన రైతులు పెట్టుబడుల రూపంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆధునిక వ్యవసాయ యాజమాన్య పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ రైతులు వరి విత్తె పద్ధతిలో సాగు చేసినట్లయితే వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా లాభం పొందవచ్చని సూచించారు. వరిసాగు లాభసాటిగా చేసుకోవటానికి యాంత్రీకరణ చాలా అవసరం అన్నారు.. పొలం తయారీ, విత్తడం, ఎరువులు వేయడం, కలుపు మందులు, క్రిమిసంహారక మందులు, పిచికారీ చేయటం, వరికోత, కట్టడం, నూర్పిడి, ఆరబెట్టడం వంటి అన్ని పనులకు యంత్రములు , డ్రోన్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.నూతన యాంత్రికరణ పద్ధతులను ఉపయోగించి సాగుఖర్చును తగ్గించుకోవచ్చుఅని తెలిపారు.. వరిసాగు నాటు వేసే ఖర్చు కంటే నేరుగా విత్తే వరిసాగుకు రూ 8వేల నుండి పదివేల వరకు పెట్టుబడుల ఖర్చు తగ్గుతుందనీ తెలిపారు. ఈ సందర్భంగా డ్రోన్ టెక్నాలజీ తో వరి లో స్ప్రే చెసే విధానం పై ప్రదర్శన ఇవ్వడం





జరిగింది. ఈకార్యక్రమంలో మండల వ్యసాయాధికారి రూప , యంగ్ ప్రొఫెషనల్ టి.శ్రీకాంత్, డ్రోన్ ఆపరేటర్ సంతోష్ రెడ్డి , బండి శ్రీను గ్రామ రైతులు నాగరాజు , కృష్టం రాజు, తదితరులు.పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట, అక్టోబర్ 16 (జనంసాక్షి) :**
మండలంలోని బోగారం గ్రామానికి చెందిన వనం చక్రపాణి అనారోగ్యంతో మృతి చెందారు. పేదరికాన్ని చూసి మానవతా దృక్పథంతో దహన



సంస్కారాల నిమిత్తం జిల్లా కాంగ్రెస్ నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట వనం కిష్టయ్య, కోడి పాందు నాథ్ ,వనం రవీందర్ , వనం సిద్దేశ్వర్, వనం చిన్న శంకరయ్య,అంతటి మల్లేశం గౌడ్ , ఇప్ప పాండురంగారెడ్డి, జిల్లా శ్రీనివాస్, అర్చనపల్లి అంబదాస్ , గుంజే సత్తయ్య తదితరులు ఉన్నారు.

## 3 వ సారి సీపీఎం మండల కార్యదర్శి గా అవిరే అప్పయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

**ఆత్మకూరు ఎస్ అక్టోబర్ 16(జనం సాక్షి).**



సీపీఎం ఆత్మకూరు ఎస్ మండల కార్యదర్శిగా మండలం లోని ఏపూరు గ్రామానికి చెందిన అవిరె అప్పయ్య 3 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పయ్య రాజకీయ నేపథ్యం 1990 లో సిఐ కాల్పుల కేసులో 45 రోజులు జైలు జీవితం గడిపారు. 1995 లో ఏపూరు నుండి ఎంపీటీసీ గా గెలిచారు. మధ్యంతరంగా 3 నెలల పాటు ఆత్మకూరు ఎస్ ఎంపిపి గా 1995 నుండి 2000 సంవత్సరం వరకు వైస్ ఎంపిపి గా పనిచేశారు. ఏపూర్ గ్రామ శాఖ కార్యదర్శిగా 3 పర్యాయాలు, మండల కమిటీ సభ్యులు గా పనిచేసినారు. నిమ్మికల్ గ్రామం లో జరిగిన 6 మండల మహా సభ లో మొదటి సారి మండల కార్యదర్శిగా ఏపూర్ లో 7 వ మండల మహాసభ 2వ సారి నిమ్మికలు లో జరిగిన 8 వ మండల మహాసభ లో 3 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన సీపీఎం జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీపీఎం పార్టీ నీ విస్తృత పరచడం కోసం కృషి చేస్తానని అన్నారు.



# మృతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ అక్టోబర్ 16 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని బుడ్డగూడెం గ్రామానికి చెందిన మృతులు సోడె సారయ్య, సోడె నరేష్ లకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. మంగళవారం రాత్రి పాల్వంచ ఇందిరానగర్ కాలనీ వద్ద ద్విచక్రవాహనం డివైడర్ ను ఢీకొన్న ప్రమాదంలో సోడే సారయ్య, సోడే నరేష్ లు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం బుడ్డగూడెం చేరుకుని మృతుల నివాసాలకు వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మెహమూద్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు కణితి కృష్ణ, నాయకులు కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాటం వెంకటరామి రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారం అందుకోవడం ఆనందకరం

## డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

గరిడేపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):
గరిడేపల్లి, నేరేడుచర్ల మండల కేంద్రంలో అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడంతో అట్టి కరపత్రాన్ని మండల కేంద్రాలలో విడుదల చేయడం జరిగింది.అరుణోదయ నాగన్నకు యుద్ధగీతి సుద్దాల హనుమంతు జానకమ్మ నాగన్నకు ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అన్నారు . ప్రజల పాటై ప్రజల గొంతుకై 50 ఏళ్లుగా పాటలే ప్రస్థానంగా సాగినటువంటివాడు అరుణోదయ నాగన్న సుద్దాల ఫౌండేషన్ తరపున అరుణోదయ నాగన్నకు జాతీయ పురస్కారాన్ని ఈ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలు కళాకారులు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని సతీష్ అన్నారు . ఎన్ని కష్టాలొచ్చినా పాటని విడువని పాటగాడు అరుణోదయ నాగన్న అని అమరవరపు సతీష్ కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా బిక్షపతి, హుజుర్నగర్ నియోజకవర్గం బి ఆర్ యస్ నాయకులు రాపోల్ నవీన్, జీలకర్ర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, వీరబాబు, సైదులు, భాస్కర్, సారంగపాణి, సైదా , పిట్ట శ్రీను, ముస్తఫా, సైదులు తదితరులు పాల్గొన్నారు.





# టియుసిఐ లో ఐఎఫ్ టీ యు విలీనసభను జయప్రదం చేయండి

- 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలి
- సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి




**టేకులపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
ఈనెల 20న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్ టియు-విప్లవ కార్మిక సంఘం ఆలిండియా గ్రేడ్ యూనియన్ 14 రాష్ట్రాల్లో పని చేస్తున్న టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో సింగరేణి కాంట్రాక్ట్, కార్మికుల మస్టర్ అడ్డావద్దా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్లో ఐఎఫ్ టి యు, టేకులపల్లి ఏరియా కార్యదర్శి సుందర్, జిల్లా నాయకులు పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు విలీన సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. టియుసిఐ, దేశంలో 14 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న టియుసిఐ సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తుందని అన్నారు. ఈ తరుణంలో ఐఎఫ్ టి యు,టియుసిఐ లో విలీనం చేసి దేశంలో ఒక బలమైన విప్లవ కార్మిక సంఘంగా ఏర్పడి తద్వారా కార్మిక వర్గంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కుదింపుకు వ్యతిరేకంగా పోరాడాలని దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందుకుంటున్న తరుణంలో అసంఘటిత రంగా కార్మికుల జీతాలు పెరగక నిరాశతో ఉన్నారని కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం చిన్న చూపుచూస్తూతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా టియుసిఐ,బలోపేతం చేసి,గత8,సవంత్సలుగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి ఉన్న సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్స్ మాత్రం కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలు మాత్రం అమలుకు ముందుకు రావడం సిగ్గుచేటు అన్నారు.కార్మిక సమస్యలపై రాజీలేని ఉద్యమాలు నిర్వహించి, కార్మికులను సంఘటితము చేసి, బలమైన కార్మిక పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచి కార్మిక వర్గ హక్కులను కాపాడుకోవా లని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈనెల 20న జరుగు సభను జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాగమణి, శారద, జ్యోతి, ఎర్రమ్మ, బాలు,సోమ్లా,రవి, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## తలసేమియా వ్యాధిగ్రస్తునికి రూ.15వేలు ఆర్థిక సాయం

**భద్రాచలం,అక్టోబర్ 16 (జనంసాక్షి):**
పట్టణంలోని ఏఎంసీ కాలనీలో నివాసం ఉంటున్న మోతుకూరి రాము రమాదేవిల కుమారుడు 11 ఏళ్ల తనీష్ తల సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ వ్యాధితో బాధపడే వారికి ప్రతి నెల రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. ప్రతి నెల రక్తం ఎక్కించాలంటే ఖర్చుతో కూడుకున్నది కావడంతో నిరుపేదలైన తనిష్ తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరాజు బుధవారం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదగా 10 వేల రూపాయల చెక్కుని అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఈవో, బాబు వైద్యం కొరకు మరొక రూ. 5 వేల నగదును అందజేశారు. బాబు తల్లిదండ్రులు దేవస్థానం ఈవోకు శ్రీనివాసరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విధుల్లో చేరిన 2024 డిఎస్సి నూతన ఉపాధ్యాయులు

**పెనుబల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**
2024 డిఎస్సి ద్వారా ఎంపికై పెనుబల్లి మండలానికి కేటాయించబడిన నూతన ఉపాధ్యాయులను బుదవారం విధుల్లో చేర్చుకోవడం జరిగిందనిపెనుబల్లి మండల ఎంఈఒ సత్యన్నారాయణ ఒ ప్రకటనలో తెలిపారు,పెనుబల్లి మండలానికి నూతనంగా 42 సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ఐదుగురు స్కూల్ అసిస్టెంట్ లు,ఇద్దరు పీఈటీలు వారికి కేటాయించిన పాఠశాలలో ఎంఈఓ ఉత్తర్వులు ద్వారా చేర్చుకోవడం జరిగిందని అన్నారు, ఈసందర్భంగాఎంఈ ఒ విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నూతన ఉపాధ్యాయులు తమ శక్తివంచన లేకుండా కృషి చేయాలనితెలిపారు , ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలనిఅన్నారు , విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు , రమేష్, వివిధ సంఘాల బాధ్యులు వనమా నాగేశ్వరావు , వివి రామారావు , వై శ్రీనివాసరావు, సురేష్ బాబు, మహేష్, వీరస్వామి, ఎన్ హెచ్ ప్రసాద్, డి శ్రీను, బెజవాడ శ్రీనివాసరావు, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నరసింహారావు కుటుంబాన్ని ఆదుకోవాలి

**సిపిఎం నాయకులు ఎంబీ నర్సారెడ్డి**

భద్రాచలం అక్టోబర్ 16 (జనంసాక్షి): భద్రాచలం హరిత టూరిజం లో గత పదేళ్లుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న ఇసంపల్లి నరసింహారావును మూడు నెలలు క్రితం అకారణంగా తొలగించడంతో మానసిక ఒత్తిడికి గురై బుధవారం గుండెపోటుతో మరణించాడని, నరసింహారావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారి కుటుంబానికి ఉపాధి కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి హోటల్ యజమాన్యాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన నరసింహారావుకి భార్య, కూతురు ఉన్నారని, వారికి హోటల్ మేనేజ్మెంట్ వారు ఉపాధి కల్పించి కూతురు చదువుకి భవిష్యత్తుకి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్ నాగరాజు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా 5 వేలు బోనస్ వర్తింపజేయాలి

- అర్హత కలిగిన ప్రతి కార్మికులకు బోనస్ ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- మండల కార్మికుల జేఏసీ డిమాండ్

**టేకులపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
కోయగూడెం ఓసి ఓబి కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా సింగరేణి ప్రకటించిన లాబాల బోనస్ 5 వేలు రూపాయలు కార్మికులందరికీ వర్తింపజేయాలి మండల కార్మికులు జేఏసీ కన్వీనర్ లక్కి నేని సురేందర్ రావు, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి ప్రకటించిన లాభాల బోనస్ ఓబీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి వర్తింపజేయా లని కోరుతూ బుధవారం టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి ఎల్ ఎస్ ఎన్ కంపెనీ కార్మికులతో జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ అధ్యక్షత వహించగా మండల జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్, నాయకులు భూక్యా దళ్ సింగ్, వీరబ్రహ్మచారి, హర్ష్య లు మాట్లాడుతూ సింగరేణి వందల సంవత్సరాల చరిత్రలో కష్టపడు తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నో ఉద్యమాల తర్వాత లాభాల బోనస్ సాధించుకుంటే, టేకులపల్లి మండలం కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ కంపెనీ వారు సుమారు 350 మంది కార్మికులకు గాను 160 మందికి మాత్రమే బోనసులు ఇచ్చి మిగతావి ఇవ్వకపోవడంలో అంతర్వేమిటో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. అంత దాపరికంగా లీస్ట్ అవుట్ చేయకుండా ఎందుకు సుమారు 160 మందికి లాభాల బోనస్ లు ఇచ్చారు. రెండు సంవత్సరాలు గా చేస్తున్న రెగ్యులర్ మస్టర్లు ఉన్న కార్మికులకు కూడా లాభాల బోనస్సు పడలేదని వారు అన్నారు. జేఏసీగా అన్ని పరిశీలించి దశల వారి ఆందోళనకు దిగామని దానిలో భాగంగానే లాభాల బోనస్సు రాష్ట్ర మొత్తం కూల్ బెల్ట్ ఏరియాలో పనిచేస్తున్న కార్మికులందరికీ పడ్డ కోయగూడెం ఓసి లో పడలేదని, అయినా ఇక్కడ ఆందోళన చేసి సాధించుకుంటే సుమారు 160 మంది కార్మికులకు మాత్రమే బోనస్ లిస్టులో చేర్పించి చేతులు దులుపు కుంటూ కంపెనీ మొండిగా వ్యవహరిస్తుందని వారన్నారు. ఇప్పటికైనా ఎల్ ఎస్ ఎన్ కంపెనీ దిగివచ్చి సింగరేణి అధికారులు చొరవ చూపి ఎలాంటి ఆంక్షలు లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి ప్రాణాలు పణంగా పెట్టి ఓబిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి లాభాల బోనస్ ఇవ్వాలని లేనిచో కంపెనీపై పోరాటం చేయడానికి జేఏసీ ఎంతవరకైనా పోతుందని వారు హెచ్చరించారు. ఈ ఆందోళనకు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, యాకూబ్ షావలి,రామ్ సింగ్ పాల్గొని సంఘీభావం తెలియచేశారు. భవిష్యత్తులో జరిగే ఆందోళనలో మేం కూడా పాల్గొంటామని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాయం వెంకన్న, సుందర్, కార్మికులు, కార్మిక సంఘం నాయకులు,రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ అనస్థీషియా డాక్టర్ల దినోత్సవ వేడుకలు

**భద్రాచలం, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ప్రపంచ అణస్తీషియా డాక్టర్ల దినోత్సవ వేడుకలను అనస్థీషియా డాక్టర్లందరూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా
డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సర్జరీలు జరిగేటప్పుడు అనస్థీషియా డాక్టర్ల యొక్క ప్రాముఖ్యత వారి విలువైన సేవలను కొనియాడారు. డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ అనస్థీషియా రంగంలోని వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోని వారి యొక్క వెలకట్టలేని పాత్ర గురించి గుర్తు చేశారు.
ఆంగ్ల అక్షరమాల లో ఏ మొదటి వరస లో ఎలా ఉంటుందో, ప్రపంచంలోని అనస్థీషియా వైద్యులు మొదటి వరసలో ఉండి మానవాళికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోని డాక్టర్స్ అందరి యొక్క ఆయువు ప్రామాణాలతో పోలిస్తే అనస్థీషియా వైద్యులు త్వరగా మృత్యువాత పడుతున్నా కానీ, మానవాళి క్షేమం కోసం తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పాటు పడుతున్న అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ట్రేజరర్ డాక్టర్ సురేష్ కుమార్ అనస్థీషియా వైద్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు అబ్దుల్ లతీఫ్ , నిఖిత, రమేష్ చంద్ర, లోకేష్, మల్లేష్, శివరామకృష్ణ ప్రసాద్ పాల్గున్నారు.

# ప్రజానాట్యమండలి ఒక సజీవ స్రవంతి

## జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



హుజూర్ నగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):
ప్రజానాట్యమండలి అనేది ఒక జీవనది లాంటిదని అది ఒక సజీవ స్రవంతి అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ భారతదేశంలో గత ఎనిమిది దశాబ్దాలుగా పేద ప్రజల గొంతుకగా ప్రజానాట్యమండలి నిలిచిందని, నాటి బ్రిటిష్ పాలకులు చేస్తున్న దురాగతాలను, అలాగే తెలంగాణలో నిజాం నవాబు సృష్టించిన అరాచకాలను, వారి దుశ్చర్యలను కళారూపాలుగా మలచి ప్రజలను చైతన్య పరుస్తున్న క్రమంలో ప్రజా కళాకారుల ధాటికి నాటి ప్రభుత్వాలు నిలువెల్లా వణికిపోయి ప్రజానాట్యమండలిని నిషేధించారని ఆ తరువాత 1974లో తిరిగి ప్రజానాట్యమండలి పునరుద్ధరించి సరిగ్గా నేటికీ 50 సంవత్సరాలు అయిన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కళాజాతాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి కులం పేరుతో, మతం పేరుతో సమాజాన్ని బీటలు వారుస్తున్న మతోన్మాద బీజేపీ నిజరూపాన్ని ప్రజలకు వివరించాలని మతం వేరు, రాజకీయం వేరు అని ప్రజలకు తెలియపరచి వారిని చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రజా నాట్యం మండలి కళాకారులపై ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అధ్యక్షత వహించగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ప్రజానాట్యమండలి నిర్మాణ బాధ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరంమల్లీశ్వరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, గోవిందు, ఈసం రాములు, భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :
పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.బుధవారం గుడిపల్లి మండల కేంద్రంలోని చిలుకమర్రి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమల కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డితో కలిసి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ త్వరలోనే రైతు భరోసా 7500 రూపాయలు ఇస్తామని నెలాఖరు లోగా రూ 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని వచ్చే నెల నుంచి రూ.2 లక్షల పైబడి ఉన్నవారికి మాఫీ చేస్తామని తెలిపారు.పత్తి కొనుగోలు కేంద్రాలు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తాయని సూచించారు. మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు, అధికారులు నిత్యం అందుబాటులో ఉండి రైతులకు పూర్తిస్థాయి సేవలు అందించాలని ఆదేశించారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి క్వింటాలుకు రూ. 7521 మద్దతు ధర పొందాలన్నారు. ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల మీద చర్యలు ఉంటాయని తెలిపారు.సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు బయోమెట్రిక్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.తూనికలు కొలతల శాఖ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రంలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా గోదాములు, మిల్లుల వద్ద పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ సెక్రటరీ ఎం కిరణ్ కుమార్, మాల్ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎస్ వేణు కుమార్, సిసిఐ ఇన్చార్జ్ శ్రీనివాస్ రావు, శ్రీ తిరుమల కాటన్ ఇండస్ట్రీస్ యజమాని పిఎసిఎస్ చైర్మన్ జాలె నరసింహ రెడ్డి, జాలె తిలక్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీపిసిసి నల్గొండ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెద్దిశెట్టి సుధాకర్, సయ్యద్ దస్తగిర్, పగిడిమర్రి రఘురాములు, భూతం సైదులు, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, కృష్ణయ్య, లోకసాని శ్రీధర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, కోట్ల జగదీష్ పటేల్, పోలగోని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## డి-40కాలువ చివరి భూములకు నీరందించాలి

### సీపీఎంజిల్లాకార్యదర్శిముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

మాడ్గులపల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి):
ఉదయసముద్రం డీ-40 కాలువ ద్వారా చివరి భూములకు నీరందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రములో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూడీ-40కాలువద్వారాసర్వారం,గుర్రప్పగూడెం,గణపతివారిగూడెం,బొమ్మకల్లుగ్రామాల మీదుగాచివరిభూములనీటినిఅందించాలని డిమాండ్ చేశారు.చివరి భూముల వరకు నీటిని అందించక పోతే రైతులను ఐక్యం చేసి సీపీఎం పార్టీ,రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రొండిశ్రీనివాస్, సహాయకార్యదర్శిపుల్లెంల శ్రీకర్, మండల కమిటీసభ్యులు బొమ్మకంటి అంజయ్య, తంగెళ్ళనాగమణి, పతానిశ్రీను, జూకూరినాగయ్య, ఊరుగొండశ్రీను, గడగోజు వెంకటాచారి,ఐతగోని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచాలి

హుజూర్ నగర్, అక్టోబర్ 16 (జనం సాక్షి):
పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచాలని రైస్ మిల్లర్లు యాజమాన్యాన్ని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. బుధవారం రైస్ మిల్లులు పరిశ్రమ ప్రాంతంలో జనరల్ బాడీ సమావేశం మామిడి వీరబాబు అధ్యక్షతన జరిగింది. గతంలో చేసుకున్న రైస్ మిల్ డ్రైవర్ రెండు సంవత్సరాలు వేతన అలవెన్సులు అగ్రిమెంట్ ఈనెల 31. 10. 2024 నాటికి పూర్తవుతున్నందున తిరిగి అగ్రిమెంట్ చేసుకొనుటకై రైస్ మిల్ డ్రైవర్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా గతంలో ఉన్న వేతనం పై నెలకి 3000/బి రూపాయలు పైన పెంచాలని అలవెన్స్ లని పెంచాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. మిగతా కార్మిక సంఘాలతో చర్చించి గతంలో మాదిరిగానే ఐక్య సంఘటనగా పోరాడాలని తీర్మానం చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, మామిడి వీరబాబు, శీలం శ్రీ హరి, గుంటి రాంబాబు, నాగరాజు, ఆకం రామారావు, నరసింహారావు, బాలకృష్ణ, డిప్లా వీరయ్య, శ్రీను, వెంకన్న, ఎలమంచి తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో జీతం ఇవ్వరు,బోనస్ అందించలేదు

### ఆపరేటర్ గుగులోతు హరిలాల్

**టేకులపల్లి, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
నెల జీతం సకాలంలో ఇవ్వరని,కనీసం పండగ బోనస్ కూడా అందించడం లేదని కోయగూడెం ఓసి లోని ఓబి ఎల్ ఎస్ ఎన్ కంపెనీలో ఆపరేటర్ గా ఏడాదిన్నర నుండి పనిచేస్తున్న ఇల్లందు కు చెందిన గుగులోతు హరిలాల్ మాట్లాడుతూ తనకు పిఎఫ్ కటింగ్ కావడం లేదని, ఎవరిని కలిసి అడిగినా కానీ సరైన సమాధానం చెప్పడం లేదని, కిచెన్ వర్కర్స్ బాత్రూం క్లీనర్స్ చేసే కార్మికులకు కూడా బోనస్ అందజేశారని, తనకు, తనతో పాటు చాలామంది కార్మికులకు బోనస్ లిస్టులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసము జీతం కూడా టైంకు పడట్లేదని ప్రతినెల 20వ తారీకు దాటిన తరువాత పడడంతో తన కుటుంబం బాగా ఇబ్బంది పడుతుందని, తనలాగే ఇక్కడ చాలామంది కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదనతో తెలిపారు. నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని, ఏ పార్టీ యూనియన్ కి సంబంధం లేదని, దయచేసి తనకు, తన తోటి కార్మికులకు సకాలంలో జీతము, బోనస్ ఇప్పించ వలసిందిగా జేఏసీ నాయకులను కోరారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడిగా గాదరి జంగయ్య.



చింతపల్లి అక్టోబర్ 16(జనం సాక్షి) చింతపల్లి మండల కేంద్రంలోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం నిర్వహించారు.. మండల కన్వీనర్ గా గాదరి జంగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమనికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు, కో చైర్మన్ విజయ్ కుమార్, రేఖల సైదులు, తెలుగు మల్ల యాదగిరి, మేకల కృష్ణయ్య , తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక సభ్యులు నల్లవెల్లి సంజీవ , అధ్యక్షతగా మండల కో కన్వీనర్ గా గంటల ఆంజనేయులు, నిమ్మ వీరయ్య ,ఆవుల సురేష్ ,నాగటి వెంకటేష్, భూతం వ ం ల ే ్ల ష ్ ,ఎన్నుకున్నారు... ఆయన మాట్లాడుతూ మాల మాదిగలను విడదీసే ఎస్సీ వర్గీకరణను రద్దు చ ే య ్ ా ల ని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కోరే సాయిరాం పూర్తి మద్దతు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బండి లక్ష్మీకాంత్ దళితులు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ ప్రాంతంలో ఉచిత మెగా వైద్య శిబిరం..

**ఉచితంగా షుగర్ బీపీ ఈసీజీ 2 డికో పరీక్షలు**

**క్యాంపులో 200 మందికి ఉచిత పరీక్షలు,మందులు అందజేత**

**గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం**

**లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగంచేసుకోవాలి..**

**జాలే నరసింహారెడ్డి అండ్ బ్రదర్స్,వస్కులా సత్యనారాయణ, లకుమారపు మల్లయ్య**



దేవరకొండ, అక్టోబర్ 16(జనం సాక్షి)
ఆధునిక అలవాట్లు జీవనశైలిని దెబ్బతీస్తున్నాయని, వ్యాధుల నిర్ధారణ నివారణ కొరకు ఇటువంటి మెగా వైద్య శిబిరాలు అవసరమని లయన్స్ క్లబ్ శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం పట్ల సెమినార్లు సైతం నిర్వహించడం గొప్ప శుభ పరిమాణం అని చిత్రియాల శ్రీమంతులు జాలే బ్రదర్స్ జాలే నరసింహారెడ్డి, జాలే తిలక్ రెడ్డి మరియూ లేకుమారపు మల్లయ్య అన్నారు. గురువారం చందంపేట మండలంలోని తెల్దేవర్ పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మరియు యశోద హాస్పిటల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాలే నరసింహారెడ్డి, జాలే తిలక్ రెడ్డిల ఆర్థిక సహకారంతో సేవారత్న అవార్డు గ్రహీత లకుమారపు మల్లయ్య పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి క్రీ,,శే లకుమారపు గురువయ్య, మరియు క్రి,,శే దొడ్డి సాయన్న మామల జ్ఞాపార్థకం ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ ఉచితమెగా వైద్య శిబిరాన్ని జాలే జాలే నరసింహారెడ్డి, జాలే తిలక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిచారు. అనంతరం వారు మాట్లాడుతూ తెల్దావరపల్లి గ్రామం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని,చందంపేట మండలంలోని ఇలాంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టడం ఇది రెండవదని,ఈ రెండిటికీ నేను సహకారం అందించడం చాల సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు వైద్య సేవలు ఉచితంగా పొందారు.గ్రామంలో చిన్నచిన్న వ్యాధులతో బాధపడుతున్న వారికి సంబంధిత డాక్టర్లచే అవగాహన కల్పించి ఉచిత మెడిసిన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యం కోసం పేద ప్రజలు ఖరీదైన ఆసుపత్రికి వెళ్లలేకపోతున్నారని కార్పొరేట్ ఆసుపత్రులను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించామని తెలిపారు. నేటి సమాజంలో లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరుస్తూ మరిన్ని ఉచిత వైద్య శిబిరాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి చందు నాయక్, జడ్పిటిసి లచ్చిరాం బుజ్జి,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కులా సత్యనారాయణ, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, క్యాంప్ చైర్మన్ చీదెళ్ల వెంకటేశ్వర్లు, కో చైర్మన్ దినేష్, జెడ్ సి వనం బిక్షమయ్య, నీల బుచ్చయ్య,వనం శీను,గాజుల రాజేష్,తిప్పర్తి రుక్మారెడ్డి, కుంచకూరి లక్ష్మణ్, గోవిందు కొండయ్య,లకుమారపు యాదయ్య, మేకల అంజయ్య, కే లక్ష్మయ్య,సుభాష్,రాజు, యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లె వెలుగు బస్సులు గుండ్రంపల్లి స్టాప్ వద్ద ఆపాలి

చిట్యాల అక్టోబర్ 16(జనం సాక్షి)
చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామం జాతీయ రహదారి ఆనుకొని ఉంటుంది గుండ్రంపల్లి చుట్టు పది గ్రామాలు ఉంటాయి ప్రతిరోజు హైదరాబాదు నల్గొండ సూర్యాపేటకు వేలాదిమంది ప్రయాణం చేస్తుంటారు దసరా సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన గ్రామస్తులు వివిధ పట్టణాల నుంచి గ్రామాల కు పండగకు రావడం జరిగింది తిరిగి తమ స్వస్థలానికి వెళ్లాలంటే గత మూడు రోజుల నుండి ఆర్టీసీ పల్లె వెలుగుల బస్సులు మా గ్రామం నుండి ఆపకుండా వెళుతున్నాయి ఆర్టీసీ అధికారులను అడిగితే పల్లె వెలుగు బస్సుని ఎక్స్ప్రెస్ బస్సు గా మార్చి హైదరాబాదుకు నల్గొండకు వెళుతున్నాయని సమాధానం ఇస్తున్నారు మరి సామాన్య ప్రజల తమ గమ్యాలకు చేరుకోవాలంటే వెంటనే పల్లె వెలుగు బస్సులను గుండ్రంపల్లి గ్రామం బస్టాప్ వద్ద నిలపాలని గ్రామస్తులు కోరారు లేనియెడల ఆర్టీసీ నల్గొండ రీజినల్ మేనేజర్ దగ్గరికి వెళ్లి ఆందోళన చేస్తామని తెలియజేశారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



ఆళ్లపల్లి అక్టోబర్ 16 (జనంసాక్షి )
అనారోగ్యంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఇక్బాల్ భార్య సయ్యద్ సలీమ(48) సంవత్సర కాలంగా అనారోగ్యం(క్యాన్సర్)తో బాధపడుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం 4:30 గంటలకు సలీమ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మృతి చెందారు. ఇక్బాల్, సలీమ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. సలీమ మృతితో కుటుంబ సభ్యులు, సమీప బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు.గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి హెడ్ కానిస్టేబుల్ మల్సూర్.

పినపాక, అక్టోబర్ 16(జనం సాక్షి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల%శీ%, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల శ్రీవిద్య ప్రైవేట్ జూనియర్ కళాశాల నందు బయ్యారం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్ వాడకం ,మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తమ విద్యా జీవనాన్ని కొనసాగించాలని, అలా కాకుండా డ్రగ్స్, మత్తు పదార్థాల మత్తులో తమ విలువైన జీవితాన్ని కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టిజి పిఎస్సి పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని దుండగుల కత్తుల దాడిలో వ్యక్తి మృతి



మాడ్గులపల్లి,అక్టోబర్ 16(జనంసాక్షి):
గుర్తుతెలియని దుండగులు చేసిన కత్తుల దాడిలో గాయాలపాలై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం పట్టపగలు మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాకునూరి కొండయ్య గౌడ్(63) ఇంట్లో ఉండగా గుర్తు తెలియని దుండగులు ఆటోలో వచ్చి తమతో పాటు తెచ్చుకున్న కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేసి బజార్లోపడేశారు.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్టు తెలిపారు.సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్ రాజు, రూరల్ సిఐ వీరబాబు మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్ కృష్ణయ్య లు సందర్శించి ఆధారాలను సేకరించారు.కొండయ్య ను హత్యచేసినట్లు భావిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఆటోను పట్టుకున్న గ్రామస్తులు దేహశుద్ధి చేయాగ పొంతనలేని సమాధానం చెబుతున్నట్లు సమాచారం . హత్య కు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వృత్తి విద్య విద్యార్థులకు ఇంటర్న్‌షిఫ్ కార్యక్రమం

కారేపల్లి, అక్టోబర్16(జనంసాక్షి) :
కారేపల్లి మోడల్ స్కూల్‌లోని వృత్తి విద్య విద్యార్థులకు ఇంటర్న్ షిఫ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సులను అందిస్తున్నామన్నారు. మీడియా అండ్ ఎంటర్ ట్రైన్‌మెంట్, ఆగ్రీకల్చర్ విభాగాలలో 10 రోజుల పాటు శిక్షణ జరిపామన్నారు. మోడల్ స్కూల్ వృత్తి విద్యా విద్యార్థులకు కారేపల్లిలోని శ్రీ బాలాజీ అగ్రీమాల్, ఎస్వీ ఫోటో అండ్ వీడియో స్టూడియోలో శిక్షణ ఇచ్చామన్నారు. వృత్తి విద్యా శిక్షణా భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వృత్తి విద్యా కోఆర్డినేటర్ సురేంద్ర, ఉపాధ్యాయులు సుధాకర్, నిషాజుబిన్, శిక్షకులు ఎస్‌కె.బాబా, అజ్మీర నరేన్‌లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది..

**సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



పినపాక, అక్టోబర్ 16(జనం సాక్షి):
ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కేవలం మాటలతోనే కాలక్షేమం చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య బుధవారం అన్నారు. పినపాక మండలం ఈ.బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎర్రజెండా పేద ప్రజలకు అండగా ఉంటుందని బూర్జువ పార్టీలతో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రజా సంక్షేమాన్ని మరిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజల తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, మడివి రమేష్, సిపిఎం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

## విద్య, వైద్యకు నా మొదటి ప్రాధాన్యత: కూనంనేని





పాల్వంచ, అక్టోబర్ 16 (జనంసాక్షి) : పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 10 బెడ్లతో కొత్తగూడెంలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఈ అంశంపై వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి రూ.40 లక్షలతో ఇక్కడ యూనిట్ ప్రారంభించామని, యూనిట్ ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయిని అన్నారు. రూ.79 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా పరిపాలన అనుమతులు వచ్చాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, ఎంపిడిఓ విజయ్ భాస్కర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఇన్చార్జి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ స్ఫృత, సీనియర్ వైద్యులు డాక్టర్ సూర్యదేవర రామమోహనరావు, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా డయాలసిస్ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన సమావేశం

## కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్



పాల్వంచ, అక్టోబర్ 16 (జనంసాక్షి) : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆవేదన సమావేశం బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జరిగింది. పాల్వంచలో గల ప్రెస్ క్లబ్ నందు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులుదేవీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బట్టు మురళి నాయక్, పాల్వంచ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మెంటం రాముల ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆపద కాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకొని ప్రతి తండా ప్రతి గూడెం ప్రతి వాడ వాడన తిరిగి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తల ఆవేదన సమావేశమని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు ఎంతో కృషి చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను స్థానిక నాయకులుగా చలామణి అవుతున్న కొంతమంది వలసవాదులు పాత బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించడం బాధాకరం దురదృష్టకరం మని తెలిపారు. పెద్దమ్మ గుడి పాలకమండలి చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన గిరిజనులకు తోనే భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీల్లో 100శాతం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కార్యకర్తలతో భర్తీ చేయాలని కోరారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని పాల్వంచ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజనులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడం జరిగిందని ఇదంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితమేనని కొనియాడారు. కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసవాదులు చేరి పార్టీ కార్యక్రమాలలో కమిటీలలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు స్థానిక నాయకత్వం మొండి చేయి చూపడం బాధాకరమన్నారు. పాల్వంచ మండలంలో ఎస్సీ ఎస్టీ నాయకులను కార్యకర్తలను అవమానపరిచే విధంగా వారిని పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టడం చాలా బాధాకరమని తెలిపారు. కావున పాల్వంచలో జరుగుతున్న పరిణామాలను కార్యకర్తలకు జరుగుతున్న నష్టాన్ని గూర్చి జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్యకి మరియు ఈనెల 23న హైదరాబాదులో గాంధీ భవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి స్థానిక నాయకత్వంపై కార్యకర్తలకు జరుగుతున్న అవమానాలపై మెమోరాండం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల యూత్ ప్రెసిడెంట్ గిరి నాయక్ , గణేష్, రాము నాయక్, బాలు నాయక్, దేవరాజ్, బీమా, మాలునాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కట్ట సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి మండలానికి 25 మంది కొత్త టీచర్లు



కారేపల్లి, అక్టోబర్16(జనంసాక్షి) : కారేపల్లి మండలానికి 25 మంది కొత్త టీచర్లు వచ్చారు. డీఎస్సీ-2024 ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ద్వారా కేటాయించిన పాఠశాలలకు బుధవారం వచ్చి జాయిన్ అయ్యారు. నల్గురు స్కూల్ అసిస్టెంట్లు యూపీఎస్ పోలంపల్లి గేటుతండా, గుంపెళ్ళగూడెం, గుట్టకిందిగుంపు, కారేపల్లి హైస్కూల్ లో జాయిన్ అయ్యారు. నూతన ఉపాధ్యాయులు పోస్టింగ్ జాయిన్ అర్డర్లను మండల విద్యాశాఖాధికారి జయరాజ్‌కు అందజేశారు. డీఎస్సీ-2024 న ద్వారా నూతనంగా మండలానికి వచ్చిన స్కూల్ అసిస్టెంట్లు 4, సెంకడ్‌గ్రేడ్ టీచర్లు 21 కి ఉపాధ్యాయ సంఘాల నేతలు స్వాగతం ఫలికారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయు సంఘాల నేతలు బానోత్ మంగీలాల్, బాలిన వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్, అజ్మీర వీరునాయర్, ఈర్యానాయక్, పాపాలాల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




# హామీలు అమలు చేయాలంటూ న్యూడెమోక్రసీ ధర్నా

పాల్వంచ, అక్టోబర్ 16 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పాల్వంచ బస్టాండ్ సెంటర్‌లో బుధవారం న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మాటలు చెప్పి పది నెలలు అవుతున్న ఇంతవరకు ఆరు గారంటీలో ఊసే లేదని ఒకటి రెండు పథకాలకు కూడా అనేక ఆంక్షలు షరతులు విధిస్తున్నారని ఇది ఎక్కడి న్యాయం ఈ ప్రభుత్వం తెలపాలని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చేయకుండా అనేక ఆంక్షలతో కూడిన షరతులు విధిస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలని ఎలాంటి షరతులు ఆంక్షలు విధించకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద, న్యూడెమోక్రసీ మరియు ప్రజాసంఘాల నాయకులు శ్రీను, నరసింహారావు, భాస్కర్, కృష్ణ, మల్లేష్, గోపి , సంపత్ కుమార్, వీరన్న, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలతో పారదర్శకత పాతర కమిటీలతో అర్హులకు ఇల్లు దూరం

## గ్రామసభలలోనే అర్హులను గుర్తించాలి : వ్యకాస

కారేపల్లి, అక్టోబర్16(జనంసాక్షి) : ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వేస్తున్న ఇందిరమ్మ కమిటీలతో పారదర్శకత పాతర వేసినట్లేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు లు విమర్శించారు. బుధవారం కారేపల్లిలో వ్యకాస మండల అధ్యక్షులు యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు లు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలతో రాజకీయ జోక్యంపెరిగి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. కమిటీ పెత్తనంతో అధికారుల పాత్ర నామ మాత్రం అవుతుందని అవినీతికి అస్కారం ఇచ్చినట్లు అవుతుందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో దళిత బంధు, బీసీ బంధులో జరిగిన అవినీతితో విసిగిన జనం ప్రభుత్వానే మార్చారనే విషయం గుర్తేరగాలన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపికను గ్రామసభల ద్వారానే జరపాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో ఇందిరమ్మ కమిటీలు గిరిజన చట్టాలకు వ్యతిరేకమన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటును ప్రభుత్వం విరమించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు దక్కకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అందోళన తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మన్నెం బ్రహ్మయ్య, కరపటి సీతారాములు దాసరి మల్లయ్య, తుమ్మెజు రామ్మూర్తి, షేక్ సైదులు, అజ్మీర శోభన్, పాపినేని నాగేశ్వరరావు, భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

